# ప్రతి ఒక్కరికి న్యాయం అందించాలన్నదే మా లక్ష్యం

సివిల్ జడ్జ్ పి.పద్మావతి

రెంజల్, ఫిబ్రవరి 12 (ఆంధ్రప్రభ)



జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ న్యాయ సేవల ద్వారా ప్రతి ఒక్కరికి న్యాయం సమకూర్చుట తమ ధ్యేయమని సివిల్ జడ్జ్ పి. పద్మావతి అన్నారు.రెంజల్ మండలంలోని కందకుర్తి సమీపంలో గల త్రివేణి సంగమ పుష్కర ఘాట్‌ను బుధవారం సందర్శించారు. పవిత్రమైన గోదావరి నదిలో పుణ్య స్నానాలను ఆచరించారు. జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో న్యాయ సేవలను ప్రజలందరికీ అందించాలనే ఉద్దేశంతో ఈ సంస్థను ఏర్పాటు చేయడం జరిగిం దన్నారు. మహిళలకు, ఎస్సీ,ఎస్టీ కులాలకు పేదవారికి,వికలాంగులకు లాయర్ల ను పెట్టుకోలేని వారికి ఉచితంగా లాయర్లను ఏర్పాటు చేసి,వారికి తగిన న్యాయ ం చేసే విధంగా చేస్తామన్నారు.15100 టోల్ ఫ్రీ నెంబరుకు ఫోన్ చేస్తే న్యాయ సలహాలు కోసం సంప్రదించాలన్నారు.మార్చి 8న జాతీయ లోక్ అదాలత్ ఆస్తి తగాదాలు,భూమి తగాదాలు,చెక్ బౌన్స్ కేసులు ఇతరత్రా కేసులు ఉంటే పరిష్క రించుకోవచ్చు అన్నారు. మారుమూల ప్రాంతాల ప్రజలకు న్యాయం చేయాలని, ఇంటింటికి వెళ్లి న్యాయ సలహాలు కోసమే త్రివేణి సంగమం రావడం జరిగింద న్నారు. ప్రజలంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆలయ కమిటీ సభ్యులు వీరిని ఘనంగా సన్మానించారు.జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# సత్యనారాయణ స్వామిని భక్తి శ్రద్ధలతో పూజించాలి

నిజామాబాద్ సాంస్కృతికం, ఫిబ్రవరి 12 (ఆంధ్రప్రభ)



సత్యనారాయణ స్వామిని భక్తి శ్రద్ధలతో పూజించాలని పౌర్ణమి రోజు శుభప్రదమని ప్రముఖ పండితులు బాల శ్రీనివాస స్వామి అన్నారు. నగరంలోని సత్యనారాయణ స్వామి ఆలయంలో విశేష పూజలు నిర్వహించి అనంతరం మాట్లాడుతూ పౌర్ణమి రోజు పూజలు చేసి. సామూహిక సత్యనారాయణ వ్రతాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించడం జరుగుతుందన్నారు. మాఘమాసంలో సత్యనారాయణ స్వామిని భక్తిశ్రద్ధలతో పూజించి వ్రతం చేసిన వారికి అనుకున్న కోరికలు నెరవేరుతాయి అని అన్నారు. పౌర్ణమి సందర్భంగా సత్యనారాయణ స్వామి వ్రతం వైభవంగా నిర్వహిస్తామన్నారు. సత్యనారాయణ స్వామి వ్రతం చేసినవారికి ఆ సత్యదేవుడు కోరిన కోరికలు నెరవేరుస్తాడని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎర్రన్న ఆలయ కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు

పట్టణంలోని లబ్ధిదారులకు సీఎంఆర్ చెక్కులు పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

భీమ్‌గల్ టౌన్/రూరల్, ఫిబ్రవరి 12 (ఆంధ్రప్రభ)

భీమ్‌గల్ పట్టణంలోని బుధవారం ఆరో,ఎనిమిదో వార్డ్ లో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా 8 మంజూరైన 8 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను, శివరంజని 26000, శివరంజని 26500, సమీనా బేగం 34000, గంగారపు మనుష 50000, రాజు కోళ్ల గంగమణి 24000, బొదిరే అశోక్ 21000, పెంట గంగామణి, 13000, ముస్కాన్ రూ.2650, చెక్కులను పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ నాయకులు మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ప్రజలకు సహాయం చేస్తూ అండగా ఉంటుందని అన్నారు.అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందుతాయన్నారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి,బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ముత్యాల సునీల్ కుమార్ కు కృతజ్ఞతలు తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బొదిరే స్వామి, పట్టణ అధ్యక్షులు జేజే నర్సయ్య, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు అనంతరావు, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు నాగేంద్ర, సర్వ సమాజ్ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు నీలం రవి, మహిళా అధ్యక్షురాలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# నేటి నుంచి కుంభాభిషేక మహోత్సవాలు

భీమ్‌గల్ టౌన్ /రూరల్, ఫిబ్రవరి 12 (ఆంధ్రప్రభ)

భీమ్‌గల్ పట్టణ కేంద్రంలోని నేటి నుండి మూడు రోజుల వరకు శ్రీశ్రీశ్రీ అయ్యప్ప దేవాలయం ప్రతిష్ఠ చేసి 12 సంవత్సరాలు అయిన సందర్భంగా ఈనెల 13, 14, 15, తేదీలలో మహా సంప్రోక్షణ కుంభాభిషేక మహోత్సవాలు నిర్వహిస్తామని ఆలయ కమిటీ అధ్యక్షుడు కర్నే సురేందర్, సర్వ సమాజ్ అభివృద్ధి కమిటీ భీమ్గల్ అధ్యక్షుడు నీలం రవి తెలిపారు.ఈ కార్యక్రమాలకు శబరిమల ప్రధాన తాంత్రి వర్యులు బ్రహ్మశ్రీ కంఠరారు మహేశ్వరన్ మోహనార్, పండితులు బ్రహ్మశ్రీ పెంద్యాల లక్ష్మీ ప్రసాద్ శర్మ, శ్రీమన్ బాల్యపల్లి సుబ్బారావు గురు స్వామి, శ్రీమాన్ చక్రవర్తుల పురుషోత్తమాచార్యులు, శ్రీమన్ నంబి వాసుదేవ ఆచార్యులు తుంగుడిగె పవన్ శర్మ గార్ల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు కొనసాగుతాయని తెలిపారు. ఈ దేవాలయం యొక్క విశిష్టత ఎత్తైన గుట్ట పైన గత 12 సంవత్సరాలు క్రితం ఈ దేవాలయాన్ని నిర్మాణం చేశారు. ఆలయ కమిటీ అధ్యక్షులు కర్నే సురేందర్ మాట్లాడుతూ... ఈ 12 ఏళ్ల కాలాన్ని పూర్తి చేసుకున్న ఈ అయ్యప్ప స్వామికి మహా కుంభాభిషేక మహోత్సవం భక్తుల కోరిక మేరకు భక్తుల యజ్ఞ కార్యక్రమం ప్రత్యేక హోమ గుండాల తో నిర్వహిస్తామని, 13వ తేదీ నాడు గోపూజ, గణ పతి పూజ, పుణ్యాహ వచనం, ప్రధాన కలశ స్థాపన పూజలు.14 నాడు మండప పూజలు, శ్రీ రుద్ర హవనము, నీరాజనసేవ, చతుర్వేద సేవలు,15 నాడు మూల మంత్ర హవనములు, బలి ప్రధానం, మహా పూర్ణాహుతి, సంప్రోక్షణ కుంభాభిషేకం మహోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ మహా సంప్రోక్షణ కుంభాభిషేక మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆలయ కమిటీ సభ్యులు అన్నారు.

# ఘనంగా మామిడిపల్లిలో ముజిగే మల్లన్న జాతర

ఆర్మూర్ టౌన్ ఫిబ్రవరి 12 (ఆంధ్రప్రభ)



ఆర్మూర్ పట్టణంలోని మామిడిపల్లిలో ముజిగె మల్లన్న జాతరను బుధవారం ఘనంగా నిర్వహించారు. గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వ ర్యంలో ప్రత్యేక పూజలు జరిపారు. భక్తులు స్వామి వారికి నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. షిడి(రథం) ను ఊరేగించారు. గుట్ట చుట్టూ జరిగిన ప్రదక్షిణలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు లక్ష్మణ్, రవి, శ్రీనివాస్, రాజన్న, సాజిద్, కుల సంఘాల పెద్ద మనుషులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కోదండ రామాలయంలో అన్నదానం



నిజామాబాదు సాంస్కృతికం, ఫిబ్రవరి 12 (ఆంధ్రప్రభ)

స్థానిక న్యాల్కల్ రోడ్‌లో గల శ్రీ కోదండ రామాలయంలో పౌర్ణమి సందర్భం గా శ్రీ రాజరాజేశ్వర పౌర్ణమి అన్నదాన సేవా సంఘం ఆధ్వ ర్యంలో అన్నదాన కార్యక్రమం జరిగిందని ఈ అన్నదాన కార్యక్రమంలో దాదాపు 500 మందికి పైగా అన్నదానం స్వీకరించారని సంఘం అధ్యక్షులు కొండ నాగేందర్ గుప్తా తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో సంఘం కోశాధికారి బేగం రాజు, కార్యదర్శి శివకుమార్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు అని, ఈ అన్నదాన కార్యక్రమం ప్రతినెల పౌర్ణమి నాడు జరుగుతుందని సంఘం అధ్యక్షులు కొండ నాగేందర్ గుప్త తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య సలహాదారులు కొమ్మ సుధాకర్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయికి ఎంపికైన క్రీడాకారులు

ముప్కాల్ ఫిబ్రవరి 12 (ఆంధ్రప్రభ)

ఇటీవల హైదరాబాదులో జరిగిన 71వ మహిళల ఇంటర్ డిస్ట్రిక్ట్ కబడ్డీ ఛాంపియన్ షిప్ పోటీల్లో నిజామాబాద్ జిల్లా జట్టుకు చెందిన క్రీడాకారిణి గోదావరి నేషనల్ టీం ప్రాబబుల్స్ లో సెలక్షన్ కావడం జరిగిందని జిల్లా కబడ్డీ సంఘం అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి అంద్యాల లింగయ్య, కె.గంగాధర్ రెడ్డిలు బుధవారం రోజు పేర్కొన్నారు. పురుషుల విభాగంకు సంబంధించి ఇటీవల ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన 71వ ఇంటర్ డిస్ట్రిక్ట్ కబడ్డీ ఛాంపియన్ షిప్ లో చక్కని ప్రతిభ కనబరిచిన సుశాంత్, శ్రీనాథ్‌లు సైతం జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించి జాతీయ స్థాయి ప్రాబబుల్స్ లో స్థానం పొందినట్లు వెల్లడించారు. ప్రస్తుతం హైదరాబాదులో జరిగే నేషనల్ కోచింగ్ క్యాంపులో శిక్షణ తరగతుల్లో పాల్గొన్నట్లు తెలిపారు. జాతీయ స్థాయిలో ఎంపిక కావడంతో జిల్లా, రాష్ట్ర స్థాయి కబడ్డీ ప్రతినిధులు, వ్యాయమ ఉపాధ్యాయులు, పీఈటీలు హర్షం వ్యక్తం చేశారు.


## యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

### బంగారు ఆభరణాలైన తనఖా ఉంచిన ఆస్తుల యొక్క ఇ-వేలం కొరకు బహిరంగ ప్రకటన

ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు యావన్మంది ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా దిగువ ఖాతాలలో తనఖా ఉంచిన బంగారు ఆభరణాల యొక్క బహిరంగ వేలం దిగువ పేర్కొనబడిన శాఖ వద్ద యాక్సిస్ బ్యాంక్ ద్వారా నిర్వహించుటకు ప్రతిపాదించబడినది.
దిగువ పేర్కొనబడిన రుణగ్రహీతలు హామీ నిమిత్తం బ్యాంక్ పేరున బంగారు ఆభరణాలు ("గోల్డ్ లోన్ సౌకర్యం") తనఖా ఉంచుటపై యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ నుండి రుణ సౌకర్యం పొందారు. పొందిన బంగారు రుణ సౌకర్యం నిమిత్తం వారు చెల్లించవలసిన మొత్తాన్ని చెల్లించుటకు రుణగ్రహీతలు / గ్యారంటార్లకు తెలుపుతూ రుణగ్రహీతలు / గ్యారంటార్లకు డిమాండ్ నోటీసులు జారీ చేయబడినవి. రుణగ్రహీతలు/గ్యారంటార్లు చెల్లించవలసిన రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, బ్యాంకు వారు తనఖా ఉంచిన వాటిని స్వాధీనపర్చుకుని మరియు "ఎక్కడ ఉన్నది అక్కడ అలాగే, "ఉన్నది ఉన్నట్లుగానే", "అక్కడ ఏది ఉంటే అలాగే" మరియు "ఎటువంటి రుణబాధ్యత లేకుండా"24 ఫిబ్రవరి 2025 (తేది)న మధ్యాహ్నం 12.30 నుండి మధ్యాహ్నం 3.30 (వేలం సమయం) వరకు దిగువ ఆస్తి షెడ్యూలులో మరింత ప్రత్యేకంగా పేర్కొనబడిన తనఖా ఉంచిన బంగారు ఆభరణాల యొక్క ఇ-వేలం అమ్మకం నిర్వహించుటకు ప్రతిపాదించారు.

**రుణగ్రహీతలు మరియు చెల్లించవలసిన బకాయి మొత్తం యొక్క వివరాలు**

| క్ర. సం. | శాఖ పేరు | రుణఖాతా నెంబరు | ఖాతాదారు పేరు | చెల్లించవలసిన మొత్తం బకాయి | డిమాండ్ నోటీసు తేది | స్థూల బరువు | నికర బరువు |
|---|---|---|---|---|---|---|---|
| 1 | నిజామాబాద్ | XXXXXXXXX5199 | బేకు భూమయ్య | 81331 | 25 అక్టోబర్-24 | 19.7 | 18.7 |
| 2 | నిజామాబాద్ | XXXXXXXXX8797 | నారెడ్ల సాయిచరణ్ | 47303 | 02-జనవరి-25 | 11.5 | 10 |
| 3 | బోధన్ సి0971టిజి | XXXXXXXXX7334 | మూడ్ బాలసంగ్రం | 186572 | 07 -జూన్-24 | 25.5 | 24.7 |

ఎలాంటి ముందస్తు నోటీసు లేకుండా ఖాతా తొలగించుటకు / వేలం తేదీ మార్చుటకు యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ వారు అధికారం కలిగి ఉన్నారు. **మధ్యాహ్నం 12.30 నుండి మధ్యాహ్నం 3.30 మధ్య (సమయం)** ఆన్‌లైన్ https://egold.auctiontiger.net (ఆన్‌లైన్ అమ్మకందారు యొక్క వెబ్‌సైట్) లో నిర్వహించబడును. వివరణాత్మక నియమ నిబంధనల కొరకు, దయచేసి ఇవ్వబడిన వెబ్‌సైట్ https://egold.auctiontiger.net (ఆన్‌లైన్ అమ్మకందారు యొక్క వెబ్‌సైట్) నకు దయచేసి లాగాన్‌కండి.

**సం/- అధీకృత అధికారి, యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్**



## శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం : 501, సల్‌కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ - 110025
సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్‌సి366027

### వేలం ప్రకటన

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికి వారిచే సర్దుబాటు చేయబడలేదు రుణగ్రహీతలందరికీ ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం వేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలు పొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా 27 ఫిబ్రవరి, 2025న మ॥03.00గం॥లకు వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీతలతో సహా అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

| క్ర. సం. | శాఖ | ఖాతా నెం. | ఖాతాదారుని పేరు | తండ్రి/ భర్త లేదా భార్య పేరు | చిరునామా | ఖాతా తెరచిన తేది | చెల్లించవలసిన మొత్తం |
|---|---|---|---|---|---|---|---|
| 1. | జూబ్లీహిల్స్ | 103942511701 | బానాల శ్రీకాంత్ | తండ్రి బానాల మధు | 3-39, దేమి పెద్ద దేమి, తాడ్వాయి మండలం, నిజామాబాద్, కామారెడ్డి, తెలంగాణ 503120 | 24-05-2024 | 11,22,642.58 |
| 2. | జూబ్లీహిల్స్ | 103942511991 | బానాల శ్రీకాంత్ | తండ్రి బానాల మధు | 3-39, దేమి పెద్ద దేమి, తాడ్వాయి మండలం, నిజామాబాద్, కామారెడ్డి, తెలంగాణ 503120 | 13-06-2024 | 4,58,856.70 |

**వేలం తేది : 27 ఫిబ్రవరి 2025న మ॥03.00గం॥లకు**

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.

**సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్**



## THE NIZAMABAD DISTRICT CO-OPERATIVE CENTRAL BANK LTD.
Lingampet, Dist: Nizamabad

**ప్రకటన** Date: 13/02/2025

శ్రీమతి గడ్డం సులోచన W/o. గడ్డం నరేందర్‌రెడ్డి వయస్సు 44 సం॥ వృత్తి: వ్యవసాయం, సర్వే నెంబర్ 544/4, 544/5ఆ భూమి విస్తీర్ణం 1.02, 0.38 గ్రామం ఎర్రపహడ్ శివారు, మం॥ తాడ్వాయి, జిల్లా: కామారెడ్డి. ఎర్రపహడ్ గ్రామంలో సర్వే నెంబర్ 544/4, 544/5ఆ విస్తీర్ణం 1.02, 0.38 కర్షకమిత్ర లోను కొరకు జతపరిచిన ప్రకారం **North:** Agri Land of A. Ravinder Reddym, **South:** Kamareddy to Lingampet Road, **West:** A. Ravinder Reddy, **East:** Pulagam Raju. ఇట్టి యజమాని అయ్యి ఉండి సంపూర్ణ స్వాధీనంలో భూమి కలదు. కర్షకమిత్ర లోను కొరకు NDCCB బ్యాంకు బ్రాంచ్ లింగంపేట్ వారి వద్ద తనఖా పెట్టుచున్నాను. కావున ఎవరికైనా ఎలాంటి హక్కులు కాని ఆక్షేపణలు కాని ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన వారం (7) రోజుల లోపల ఈ క్రింది చిరునామాకు తెలియజేయగలరు.

సం/- బ్యాంకు మేనేజర్ G. KUMARASWAMY